ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం: కాంగ్రెస్

విశాలాంధ్ర -పులివెందుల టౌన్: భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఇందిరాగాంధీ 31వ వర్ధంతి వేడుకలను ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ పరిపాలన హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మను స్ఫూర్తిగా తీసుకొని నేటికి ఇందిరమ్మ రాజ్యం -ఇంటింటా సౌభాగ్యం అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆశయాలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో కృషి చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, మహేంద్ర, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రైతు భరోసా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ మొదటి విడతగా 15 క్వింటాళ్ళు జే జి రకం అందుబాటులో ఉన్నాయని, కేజీ విత్తనాల పూర్తి ధర రూ.64 .56 కాగా 25శాతం సబ్సిడీతో రూ.16.14 పోగా రైతు వాటా రూ 48.42 చెల్లించవలసి ఉంటుంది. విత్తనాల కొరకు రైతులు రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి తీసుకోవాలని కోరారు. అలాగే పంట నమోదు జాబితాలను రైతు భరోసా కేంద్రాలలో సోషల్ ఆడిట్ కోసం ప్రదర్శించడం జరిగిందని కావున రైతులు తమ పేర్లు ఇతర వివరాలను సరిగా నమోదు చేయబడ్డాయో లేదో తెలుసుకోవాలని కోరారు. నమోదు సరిగా లేకుంటే సరి చేసుకోవాలని తెలిపారు.

పొడిచెత్త 'జువారి'కి తరలింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికపరిధిలో ఇళ్ల నుండి సేకరించిన చెత్తను సమీపంలోని జువారీ సిమెంట్ పరిశ్రమకు తరలిస్తున్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి రోజు నివాస గృహాల నుండి చెత్తను సేకరిస్తున్న విషయంతెలిసిందే. సహజంగా వీటిని డంపింగ్ యార్డుకు తరలించడం పరిపాటి. అయితే శాశ్వత ప్రాతిపదికన డంపింగ్ యార్డు అందుబాటులో లేకపోవడంతో సేకరించిన చెత్త నుండి పొడి చెత్తను వేరుచేసి ప్లాస్టిక్ సంచుల్లో నింపి పురపాలిక ట్రాక్టర్ల ద్వారా జువారీ పరిశ్రమకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ పురపాలిక పరిధిలో ప్రతి రోజు సుమారు 12 టన్నుల మేర చెత్త సేకరణ జరుగుతోందన్నారు. ఇందు నుండి రోజు ఒకటిన్నర టన్ను మేర పొడి చెత్తను జువారీకి తరలించడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను సోమవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్‌తో పాటు శానిటరీ కార్యదర్శులు పర్యవేక్షించారు.

ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలి: నీలి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్ సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద, మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శ్రేణులు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ముందుగా ఓల్డ్ రిమ్స్ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు . అనంతరం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ పేద బడుగు బలహీన వర్గాల కోసం, ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ బండి జకరయ్య, రాష్ట్ర నాయకులు మోపూరి వెంకటరమణారెడ్డి, చీకటి చార్లెస్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, రాష్ట్ర మైనార్టీ నేతలు ఆరిఫుల్ల, అలీ ఖాన్, రాష్ట్ర ఎస్సీ నేత మల్లెం విజయభాస్కర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కులయప్ప, రాష్ట్ర బీసీ నేత శ్రీనివాసులు, జిల్లా నేతలు ప్రసాద్ గౌడ్, సాదికలి, ఓబులేసు, రసూల్, సాంబశివుడు, అరుణ, గౌరీ, నాగలక్ష్మి, సంతోషమ్మ, మల్లికబేగం, ఆనంద్, వేణుగోపాల్, ఆసిఫ్, ఫైరోజ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకై మరో పోరుకు సిద్ధం కండి



విశాలాంధ్ర-కడప రూరల్ : కార్మిక హక్కుల సాధన కోసం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాల్సిన సమయం కనిపిస్తున్నదని ఏఐటీయూసీ 103 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో వారు పిలుపునిచ్చారు. ఆదివారం ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ముందు ఏఐటీయూసీ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు బండి రామలింగారెడ్డి, మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలకమైనపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, దస్తగిరి, రామచంద్రారెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటేష్, శ్రీకాంత్, రాజ్ కులాయప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఫ్‌యూలో రాష్ట్రీయ ఏక్తా దివస్



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి విద్యార్థి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ.సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 147 వ జయంతి సందర్భంగా కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ.సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం యొక్క స్వాతంత్ర పోరాటంలో మరియు భారతదేశం యొక్క ఏకీకరణ సమయంలో వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఏక్తా దివస్ ప్రతిజ్ఞను సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ పీవోలు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై స్పందించి న్యాయం చేయాలి:ఎస్పీ



విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లాలో బాధితులు పోలీసు శాఖ కు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీఅన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఘనంగా ఏఐటీయూసీ103వ ఆవిర్భావం దినోత్సవం

పాత రిమ్స్ ఆటో స్టాండ్ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం :జండా ఆవిష్కరించిన నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 103వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో కడప నగరంలో 14 సెంట్రల్ లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి కడప జిల్లా అధ్యక్షుడు గుంటి.వేణుగోపాల్. ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ కేసి బాదుల్లా, సిపిఐ కడప నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నది మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మిక గర్జవల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించింది, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం అందరికన్నా ముందే నినదించి సంఘం ఏఐటీయూసీ. దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు పోరు కలిపిన మొనగాడి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించింది ఏఐటీయూసీ.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక రాజకీయ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేయడంలో రోజురోజుకు ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను కుదించుకుపోతుందన్నారు.

ఏఐటీయూసీ 103 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధం సంఘాలు ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగరంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బారాయుడు, ఏఐటీయూసీ అనుబంధం సంఘాల కడప నగర నాయకులు ఆర్.బాబు, తారక రామారావు, నరసింహ, భీమరాజు, హుసేన్, శాంతమ్మ, లక్ష్మీనరసమ్మ, సుబ్బారాయుడు, నర్సింహులు, కృష్ణ రెడ్డి,మల్లేశ్వరెడ్డి, శ్రీనువాసులు, పుల్లయ్య, నాగిరెడ్డి, రియాజ్, రామకృష్ణ, అంజి, శివ, వెంకటేష్, సుదీర్, ధర్మ, మల్లి, ఆధామ్, ఎల్లయ్య, బాలు యాదవ్, విజయ్, జిలాన్, శ్రీనివాసులు, శివ, రాకేశ్, రసూల్, రహీమ్, మాస్టర్, హనుమంతు, ఈశ్వరయ్య, సిపిఐ కడప నగర నాయకులు మనోహర్ రెడ్డి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, మునెయ్య, నాగరాజు, మైనుద్దీన్, తదితరులు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

కడప నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ భాష, నగర మేయర్ కె.సురేష్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగరాన్ని యుద్ధ ప్రాతికపదిన పనులు చేపట్టి అతి సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ భాష, నగర మేయర్ కె. సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర మేయర్ కె.సురేష్ బాబు అధ్యక్షతన నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎస్‌బి అంజాద్‌భాష, కమలాపురం శాసనసభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డిలు ఆహ్వానితులుగా హాజరు కాగా మున్సిపల్ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్‌భాష సభను ఉద్దేశించి మాట్లాడుతూ కడప నగరాన్ని యుద్ధ ప్రాతిపదిన నగర అభివృద్ధి, సుందరీకరణలో భాగంగా పారిశుద్ధ్యం, స్వచ్ఛతకు అతి ప్రాధాన్యత నిచ్చి కడప నగరాన్ని ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన సుందర నగరంగా తీర్చి దిద్దుతామన్నారు. ఏమాత్రం ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా రోడ్ల విస్తరణను చేపడతామన్నారు. కడప నగర మేయర్ కె.సురేష్ బాబు మాట్లాడుతూ నగరంలో త్రాగునీరు, పరిశుభ్రత, పారిశుద్ధ్యం తోపాటు నగర సుందరినీకరణకు కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి యుద్ధప్రాధికపడిన పనులు చేపడతామన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పై ఆయా డివిజన్ కార్పొరేటర్ల ఎదురైన సమస్యలను నిర్దిష్ట ప్రణాళికతో చర్యలు చేపట్టి సానుకూలత వాతావరణాన్ని సమకూరుస్తామన్నారు. 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ ఉమాదేవి మాట్లాడుతూ ఇర్కార్‌సర్కిల్‌లో నిరుపేదలు వ్యాపారం చేసుకునే వారిని గతంలో ఖాళీ చేయించారు. అక్కడ ఆ ప్రాంతంలో లీజుకు ప్రపోజల్ పెట్టినందున లీజుకు ఇచ్చే దాని కన్నా అక్కడే ఎంతో మంది నమ్ముకున్న వారికే ఆ లీజును కేటాయిస్తే వారి వద్ద నుండే మనం తీసుకోవచ్చని సభాముఖంగా కోరారు. ఈ సమావేశంలోకమలాపురం శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక దీపాలతో మారుమోగిన శివాలయాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు కార్తీకసోమవారం సందర్భంగా వేకువజామున పెద్ద ఎత్తున మహిళలు శివాలయం వద్ద కార్తీకదీపాలు వెలిగించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకం, గణపతిపూజ చేశారు. కొత్తమాధవరంలో ముకుంద మల్లేశ్వరదేవాలయం నందు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకొన్నారు. అనంతరం కడప-చెన్నై ప్రధాన రహదారిలోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు కార్తీక సోమవారం సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం ఏర్పాటు చేసిన వారు కీ.శే.ముమ్మడి వెంకటసుబ్బారెడ్డి, కీ.శే.ముమ్మడి బుజ్జమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ముమ్మడి సుధాకర్‌రెడ్డి, పోలుబుచ్చయ్యగారిపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి పెద్దఎత్తున అన్నదానం ఏర్పాటు చేసి భక్తులకు 12నుంచి 3 గంటల వరకు నిరంతర అన్నదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వామి గురుస్వామి నిత్యానందరెడ్డి, ముమ్మడి సుధాకర్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, రేణుకదేవి, విశాలాంధ్ర విలేకరి గుండ్రాతి మహేశ్వరయ్య, పలుకూరి దత్తాత్రేయ, రాయల్ టైలర్, దిలీప్, భక్తులు పాల్గొన్నారు.

కళాశాల ఆధ్వర్యంలోజాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు



విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ఆర్ ఎస్ఆర్ఆర్ఎమ్ డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు. ఆ కళాశాల ఆధారంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పునస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి కమలాపురంలో ఐక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రధానాచార్యులు సి.వి.రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ సమైక్యతకు ధృడ సంకల్పంతో కృషి చేసిన మహనీయులు పటేల్ గారిని, వారి జయంతిని పురస్కరించుకొని ఈ జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. కళాశాల గౌరవ సలహాదారులు డా.సి.వి.రాయుడు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో చిరస్మరణీయులు ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డి వినయ్ కుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.వినోద్ కుమార్ ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులోకి డిజిపిఎస్ టెక్నాలజీ

ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప సర్వే చేయడంలో నూతనంగా టెక్నాలజీని ఉపయోగించడంలో డిజిపిఎస్ టెక్నాలజీ తో సర్వే చేయడం వల్ల స్థలాలు పూర్తిస్థాయిలో సర్వే నివేదిక అందించవచ్చు ఉచ్చని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అన్నారు సోమవారం కడప నగరంలోని ఏడురోడ్ల వద్ద డీజీపీఎస్ టెక్నాలజీని ప్రారంభించడం జరిగింది అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీజీపీఎస్ సర్వే తో ఏటువంటి అవకతవకలు లేకుండా పూర్తిస్థాయిలో సర్వే చేయవచ్చు అన్నారు. ఇలాంటి సర్వే చేసినప్పుడు దొంగ డాక్యుమెంట్లకు తావు ఇవ్వకుండా జరుగుతుందన్నారు. మామూలుగా సర్వే చేయడం వల్ల స్థలాలకు రిపోర్టు లేట్ అవుతుందని అలా జరగకుండా ఉండడానికి డిజిపీఎస్ టెక్నాలజీ తో సర్వే చేసి సర్వే రిపోర్టు తొందరగా ఇవ్వచ్చు అన్నారు. డిజిపిఎస్ టెక్నాలజీని కడపకు తీసుకురావడం చాలా గొప్ప విషయమని కరీముల్లాను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి డివిజన్ కార్పొరేటర్ షఫీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ గంజాయి విక్రేతలు అరెస్ట్ : సెల్‌ఫోన్లు స్వాధీనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అక్రమ గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆమె టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ప్రేరణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ వెనుక నారాయణ స్కూల్ వద్ద గంజాయి విక్రేతలు ఉన్నారని తమకు రాబడిన సమాచారం మేరకు టూటౌన్ సీఐ ఇబ్రహీం, ఎస్ఈబి ఇన్స్‌పెక్టర్ మోహన్‌రెడ్డి సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకున్నారని అన్నారు. అందులో మొదటి వ్యక్తి విశాఖ జిల్లా రోలుగుంట మండలానికి చెందిన జిగిరెడ్డి గౌరినాయుడు అను వ్యక్తిని విచారించగా గడిచిన 5సంవత్సరాల నుండి గంజాయి విక్రేయిస్తున్నట్లు అతనిపై గతంలో రెండు కేసులు ఉన్నట్లు తెలిపారు. గౌరినాయుడు గంజాయి వ్యాపారం చేస్తున్నాడని ఖాజీపేట మండలానికి చెందిన రమేష్ అనే వ్యక్తి తెలుసుకొని గంజాయి తెచ్చుకొని వ్యాపారం చేసుకుంటున్నాడని అన్నారు. జమ్మలమడుగుకు చెందిన లాలు, రమేష్ దగ్గరికి వచ్చి గంజాయి కావాలని అడుగగా గౌరినాయుడు గంజాయి ఇవ్వగా అక్కడ ముగ్గురిని పట్టుకొని వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని వెల్లడించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకొని జీవితం నాశనం చేసుకోవద్దని తెలిపారు.

అంగన్‌వాడీ వ్యవస్థలో తప్పులు జరిగితే కఠిన చర్యలు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ సెంటర్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్లలోని స్త్రీ శక్తి భవన్లో మూడు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేస్తున్నానని అక్కడ ఉన్న లోటు పాట్లను గ్రహించి చిన్న చిన్న తప్పులు ఉంటే వాటిని సరిదిద్దు కోవాలని వారికి సూచించామన్నారు. పెద్ద తప్పులు చేస్తే మాత్రం క్షమించే ప్రసక్తే లేదన్నారు. తన సొంత నియోజకవర్గమైన బద్వేల్ ప్రాంతంలో ఉన్న అంగన్వాడి సెంటర్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో అందరికీ ఈ సమావేశం ద్వారా తగిన సూచనలు ఇస్తున్నామన్నారు. నా నియోజకవర్గాన్ని సరిదిద్దుకోలేకపోతే రాష్ట్రంలో నేను మిగతా వారికి ఎలా చెప్పాలని ప్రశ్నించారు. చిన్నపిల్లలకు అందించే పౌష్టికాహారంలో చేతివాటం ప్రదర్శిస్తే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. మీరు పడే సమస్యలు నాకు తెలుసని వాటిని అధికమించేందుకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసి డిసి అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించాలి

జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించాల్సిందేనని తద్వారా పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మండలకేంద్రమైన సిద్దవటం గ్రామ సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 30 శాతం ఇంటి పన్నులు, 50 శాతం నాన్ ట్యాక్సెస్ రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.3 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులందరూ మార్చి చివరి నాటికి వంద శాతం పన్నులను వసూలు చెయ్యాలని ఆదేశించామన్నారు. సిద్దవటం మేజర్ గ్రామపంచాయితీలో ఈ ఏడాది రూ.12లక్షలు, గత ఏడాది రూ. 4 లక్షలు పన్నుల రూపంలో ఆదాయం రావాల్సి ఉండగా 30 శాతం మాత్రమే పన్నులు వసూలు చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు క్వార్టర్స్, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ లకు సంభందించిన పన్నులు అధిక మొత్తంలో రావాల్సి ఉందని, వారు చెల్లించడం లేదని బిల్ కలెక్టర్ సుజాత ఆయన దృష్టికి తేగా బకాయిలు వున్న ప్రతి ప్రభుత్వకార్యాలయానికి డిమాండ్ నోటీసు ఇవ్వాలని ఎవ్వరైనా పన్నులు చెల్లించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ పులిరామ్ సింగ్, హౌసింగ్ ఏఈ జిలానీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ సెక్యూరిటీ గార్డుగా సీఐడీ చీఫ్ సునీల్‌కుమార్

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఏపీలో సిఐడి ఛీఫ్ సునీల్ కుమార్ సీఎం వైఎస్‌జగన్మోహన్ రెడ్డి చేసే అక్రమాలు, దౌర్జన్యాలకు సెక్యూరిటీ గార్డుగా వ్యవహరిస్తున్నారని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆరోపించారు. కడప జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఐసిపిఎస్ అధికారి, సిఐడి ఛీఫ్ సునీల్ కుమార్‌పై విమర్శలు చేశారు. దళిత వాదినని చెప్పుకునే సునీల్ కుమార్ ఇప్పటిదాకా దళితులకు అన్యాయం జరిగితే ఎందుకు అడగలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్ విషయంలో ఎందుకు నోరు మెదపలేదన్నారు. వరప్రసాద్ అనే దళితుని పోలీస్టేషన్‌లో గుండు కొట్టించిన ఘటనలో ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు. దళితవాదిని అన్న ముసుగులో ఏం చేసినా తాము ఊరుకోమని అనిత హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని ఆమె కోరారు. రఘురామ కృష్ణమరాజు విషయంలో సిఐడి ఎంత అత్యుత్సాహం కనబరిచిందో తెలుసుకున్నారు. సీఎం కావడానికి జగన్ వాడుకున్న కోడి కత్తి కేసులో శ్రీను నాలుగేళ్లుగా జైల్లో ఉండే ఈ సిఐడి అధికారికి తెలియదా, ఎందుకు అతన్ని బటయకు తీసుకురాలేకపోతున్నారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే జగన్‌కు సెక్యూరిటీ గార్డుగా, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని, తాము బెదిరించడం లేదని, రాజ్యాంగాన్ని గౌరవించమని కోరుతున్నామని వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, కడప నియోజకవర్గం ఇంచార్జ్ అమీర్ బాబు, గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, వికాస్ హరి, శ్వేతా రెడ్డి, శ్రీదేవి, పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు:ఎంవిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో బద్వేల్ ఎం.వి.ఐ శేఖర్ రావు వాహనాల తనిఖీ నిర్వహించారు..తనిఖీలో భాగంగా ఇన్సూరెన్స్, ఫిట్నెస్, లైసెన్స్ మొదలైనవి లేని స్కూల్ బస్సులకు ఫైన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ బస్సులకు సంబంధించి 32 నిబంధనలను పాటించాలని వారన్నారు.

గ్రామం మొత్తం ముంపుగా ప్రకటించాలి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండలంలోని గండికోట ప్రాజెక్టు కింద గతంలో కె.సుగుమంచిపల్లి గ్రామంలో కొంత భాగం మాత్రమే ముంపునకు గురైంది. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు నిల్వ ఉండటంతో గ్రామం చుట్టూ నీరు చేరింది. దీంతో ముంపునకు గురిరాకుండా మిగతా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సుగుమంచిపల్లె గ్రామస్థులు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిపి గ్రామం మొత్తం ముంపుగా పరిగణించి నష్ట పరిహారం అందచేయాలని కోరారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పరిశీలించి తగిన న్యాయం చేస్తామని, ఇప్పటికే పరిహారం పొందిన వారి ఇళ్లు గుర్తించి తొలగిస్తామని చెప్పినట్లు గ్రామస్థులు తెలిపారు.

పిల్లలకు నాణ్యమైన భోజనం అందించండి

రాష్ట్ర ఫుడ్ కమిటి చైర్మెన్ చిత్తా విజయ్‌ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో ఉన్న అంగన్వాడి కేంద్రాలన రాష్ట్ర ఫుడ్ కమిటిచైర్మెన్ చిత్త విజయ్‌ప్రతాప్ రెడ్డి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన చిన్న పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషకాహారం నాణ్యతగా అందించాలని అన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో రుచికరమైన భోజనం అందచేయాలని అన్నారు. అదే విధంగా బాలింతలకు, గర్భవతులకు పాలు అందించాలని అన్నారు. పిల్లల నోటి కాడిది లాగితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం అంగన్వాడి స్టాక్ రిజిష్టర్‌ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. అదేవిధంగా పిల్లలకు ఆకుకూరలు, చిక్కిలు నాణ్యతంగా ఉండేవి మాత్రమే పంపిణి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ చంద్రకళ, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి సూపర్‌వైజర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని కోరుతూ సోమవారం సీడీపీఓ శ్రీలతకు సిఐటియు నాయకురాలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రేట్2 అంగన్వాడి సూపర్వైజర్ల రాత పరీక్షల్లో అక్రమాలు జరిగాయని, అనేకమంది వర్కర్లు కోర్టుకు వెళ్లారన్నారు. కోర్టు తీర్పు రాక ముందే ఇంచార్జి సూపర్వైజర్లుగా నియమిస్తున్నామని ప్రభుత్వం ప్రకటన చేసిందని తెలిపారు. కోర్టు తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. 2017లో సర్కులర్ జారీ చేసిందని ఇన్చార్జి సూపర్వైజర్లు నియమించి కనీసం వారికి ఇస్తామన్న 2500/-రూపాయల వేతనం కూడా ఇవ్వకుండా వేతనం లేని వెట్టి చాకిరి చేయించుకుని మోసం చేస్తున్నారన్నారు., రెగ్యులర్ సూపర్వైజర్లను నియామకాన్ని ప్రక్రియ కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పు వచ్చే వరకు ఇన్చార్జి సూపర్వైజర్ల నియమాకాన్ని ఆపాలని కోరారు., కార్యక్రమంలో పులివెందుల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సిఐటియు అంగన్వాడి నాయకురాలు సలిమా, పద్మ, సుధా, మమత,లావణ్య, శ్రీలత,స్వప్న,దీప పాల్గొన్నారు.

మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు

టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందంటే మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ అభ్యర్థి రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు తల ప్రాంతంలో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రాజకీయాలు చేస్తున్నారన్నారు. విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేస్తే రాయలసీమలోని వైసీపీ ఎమ్మెల్యేలు అందుకు అంగీకరిస్తారని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినప్పటికీ రాయలసీమ ప్రాంతంలో ఏమాత్రం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. సీఎం జగన్ కడపకు సంవత్సరంలో రెండు మూడు సార్లు వచ్చినప్పటికీ శిలాఫలకాలికే పరిమితమైందని ఎదవ చేశారు. కడప స్టీల్ ప్లాంట్ కు ఎంత మేరకు బడ్జెట్ కేటాయించారు. వైసీ పి ప్రభుత్వం ప్రజల అభిప్రాయం మేరకు నడుచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడ రాజధాని అనడం చాలా ఇద్దూరమన్నారు. కేంద్రం స్వరూప్ తీసుకొని ఇప్పటికైనా మూడు రాజధానుల ప్రతిపాదనలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

అమరవీరుల ముగింపు వారోత్సవాలు

కమాండెంట్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సిద్దవటం : 11వ ఏపీఎస్పీ బెటాలియన్లో సోమవారం ఘనంగా పోలీసు అమరవీరుల ముగింపు వారోత్సవాలు నిర్వహించినట్లు కమాండెంట్ ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని భాకరాపేట సమీపంలో వున్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్లో పోలీసు అమరవీరుల ముగింపు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా కమాండెంట్ ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భముగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందరితో జాతీయ సమైఖ్యత ప్రతిజ్ఞ చేయించి కమాండెంట్ చేతుల మీదుగా జండాను ఊపి (రన్ ఫర్ యూనిటీ) జాతీయ సమైక్యత పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో బెటాలియన్ ఆఫీసర్స్, సిబ్బంది, సిద్దవటం స్కూల్, బెటాలియన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా 2 కిలోమీటర్లు, జాతీయ సమైక్యత పరుగు పందెంలో విజేతలైనటువంటి బెటాలియన్ సిబ్బందికి, పోలీసు పిల్లలకు, వ్యాసరచన, చర్చా పోటీలు విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులను కమాండెంట్ చేతులు మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యాక్రమంలో అడిషనల్ కమాండెంట్ కే. ప్రభు కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ కే. వెంకట రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, స్కూల్‌విద్యార్థులు పాల్గొన్నారు.

బద్వేల్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం క్రాస్ రోడ్ వద్ద ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దు చేసే విధంగా కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నాయని ఆయన తప్పు పట్టారు. ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి సంస్థలన్నీ అన్నిటిని ప్రైవేట్ పెత్తందారులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు జివెల్ నరసింహ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి నిత్య, కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర వైఎస్ఆర్ కడప జిల్లా

ప్రతి మహిళా పట్టణాభివృద్ధికి సహకరించాలి: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ అభివృద్ధికి ప్రతి మహిళా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ కోరారు. పట్టణ పరిధిలోని గుంతబజార్ సచివాలయం పరిధిలో తడిచెత్త పొడిచెత్త వేరుచేసే ప్రక్రియను ఆయన సోమవారం పరిశీలించారు. స్వచ్ఛ పులివెందులగా తీర్చిదిద్దుటకు ప్రతి మహిళా పురపాలక సంఘానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి చెత్త సేకరణ వాహనానికి అంద చేసిన మహిళకు చీరలను బహుమతిగా అంద చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్,,మెప్మా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోగా నిర్మాణ పనులను పూర్తిచేయండి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలో నిర్మాణదశలో ఉన్న పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్మాణదశలో ఉన్న అభివృద్ధి పనులను సోమవారం ఆయన మున్సిపల్ కమిషనరుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల మోడల్‌టౌన్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఆ దిశగా అధికారులు వ్యవహరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, శ్రీకాంత్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ - యూనిటీ రన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ ఏక్తా దివాస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతీయ ఐక్యతకు చేసిన కృషిని గురించి వివరించారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి మరియు మొదటి హోం శాఖ మంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కుల,మత,పేద మరియు ధనిక విభేదాలు లేకుండా వివిధ రాష్ట్రాల ప్రజలని ఐక్యతతో మెలగడానికి చేసిన కృషిని గురించి వివరించారు. భారతదేశ ప్రజలు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను గుర్తించి గత 8 సంవత్సరాలుగా ఈ రోజున రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను నిర్వహించడం హర్షదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ శ్వేత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు డా.మూలె సుధీర్‌రెడ్డి సోమవారం ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో కలిసి విజయవాడలోని శ్రీకనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు నాయకులు తెలిపారు. అలాగే రైతులు ఈ ఏడాదికూడా పాడి పంటలతో ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం అక్కడి విశ్రాంతి భవనంలో జడ్పీటీసీ బాలయ్య ప్రధాన అనుచరులలో ఒకరైన హనుమనగుత్తి శ్రీనాథ్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శ్రీనాథ్‌కు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ బాలయ్య శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడంతో పాటు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దనపాడు సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డితో పాటు మార్తల కృష్ణారెడ్డి, షేక్ సత్తార్, రాజోలి బయపురెడ్డి, చింతల ప్రసాద్, వల్లెపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు

విశాలాంధ్ర-అట్లూరు : భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చిన్నకేశంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య పేర్కొన్నారు. భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతినిపురస్కరించుకొని సోమవారం ఉదయం జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వి.రమణయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశం యొక్క స్వాతంత్రం పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మాదన విజయ కుమార్, ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, టి.పెంచలయ్య, కె.గంగయ్య, టి.వి.సుబ్బారావు, ఎస్.వరలక్ష్మి, ఎన్.గౌస్ బాషా, ఎస్.సురేష్ రవి కుమార్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కలసపాడులో ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- కలసపాడు : కడప జిల్లా, మండల కేంద్రమైన కలసపాడు బస్టాండ్ సెంటర్ నందు సోమవారం సిపిఐ, ఏఐటీయూసిల ఆధ్వర్యంలో భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం అని 1920 అక్టోబర్ 31 న దేశ రాజధాని ముంబై నగరంలో పునాది వేసుకొని, నాటి నుండి, నేటి వరకు సమరశీల పోరాటాల చరిత్ర కలిగిన కార్మిక సంఘంగా ఏఐటియుసి అని, సిపిఐ మండల కార్యదర్శి, జాకోబు, సహాయ కార్యదర్శి నారాయణ, దేవదానం, చిన్నప్ప, బాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాకోబు మాట్లాడుతూ కార్మిక వర్గానికి ఉద్యమ ఓనమాలు నేర్పిన చరిత్ర ఏఐటీయూసీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆటో ఆశా, మిడ్ డే మీల్స్, హాస్టల్ వర్కర్స్ ,స్కూల్ స్వీపర్స్, పంచాయతీ, అంగన్వాడి, స్కీం వర్కర్స్, స్వచ్ఛ భారత్ కార్మికుల, హమాలి, బిల్డింగ్ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. అసంఘటిత కార్మికుల సమస్యల కోసం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా కార్మికులంతా సంబరాలు జరుపు కోవడం ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

కార్మిక హక్కులే ధ్యేయంగా నిరంతరం పోరాటం

విశాలాంధ్ర-కొండాపురం: కార్మిక హక్కుల ధ్యేయంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం కొండాపురం నందు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌బాష, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కులే ధ్యేయంగా, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో స్వాతంత్ర్యం కోసం కార్మికుల హక్కుల కోసం 1920అక్టోబర్ 31న బొంబాయి నగరంలో లాల లజపతి రాయ్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, డాంగ్రే ఇంద్రజీత్ గుప్తా తదితరుల నాయకత్వంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆవిర్భవించిందని అన్నారు. 102సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం ఎన్నో చట్టాలను సాధించిందని వారు పేర్కొన్నారు. కార్మికుల కోసం సమగ్రసంక్షేమం చట్టం తీసుకురావాలని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం అందించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుదర్శన్‌రెడ్డి, రామయ్య, ఏఐటీయూసీ నాయకురాళ్లు తారాదేవి, వరలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో సోమవారం దివంగత మాజీ కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్ 147వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి చైతన్య సాంఘీక సేవాసంఘం అధ్యక్షులు కరుమూరి వెంకటరమణయ్య, పుట్టపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, విశ్రాంత తెలుగు పండితులు భాస్కర్‌రాజు, వెంకటేషులు ముఖ్య అతిథులుగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు పండితులు జీ.వెంకటేష పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి :కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసి సాయికాంత్ వర్మ, ఇంచార్జి డిఆర్వో, స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ పీడీ యదుభూషన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నరసింహులు, చంద్రమోహన్, అనుడ విసి శ్రీలక్ష్మిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, మెప్మా పీడి రామమోహన్ రెడ్డి, ఐసిడిఎస్ పీడి రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం : సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : భారతదేశంలో స్వాతంత్రం కోసం, కార్మికుల హక్కుల కోసం 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో లాలాలజపతిరాయ్, పండిత్ జవహర్లాల్ నెహ్రూ, డాంగే ఇంద్రజిత్ గుప్తా తదితరుల నాయకత్వాన ఏఐటియుసి ఆవిర్భవిం చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి జీ.చంద్ర గుర్తు చేశారు. కడప నగరంలో సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ యందు గూడ్స్ హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి జి చంద్ర, మార్కెట్ యార్డులోని సివిల్ సప్లై గోడౌన్ యందు ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా, బిల్టప్ సర్కిల్ ఆటో స్టాండ్ యందు ఏఐటీయూసీ నగర అధ్యక్షులు సుబ్బరాయుడులు ఏఐటీయూసీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సంపదను కార్పొరేట్లకు దోచిపెటోడుతు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతూ ఆదాని, అంబానీలకు కట్టపెడుతూ, బ్రిటిష్ కాలంనాటి కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తున్న మోడీ విధానా లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అసంఘటిత రంగ హమాలీల కోసం సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు స్కీం కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే లింగన్న, రైల్వే గూడ్స్ షేడ్ హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్ మహబూబాషా, కోశాధికారి శ్రీను,పాల్, చిన్న ఓబులేసు, గంగయ్య, సూరి, సుబ్బారామ్, నాగేంద్ర,రంగా, మల్లి, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు మురారి, శ్రీకాంత్, ప్రతాప్, శ్రీను, రాజశేఖర్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. హుస్సేన్, కృష్ణ, ప్రభాకర్ డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి కే మునయ్య, ఇన్సాఫ్ నగర కార్యదర్శి ఎస్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌క్లినిక్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: మండలంలోని పలుగురాళ్ల పల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గొడ్లవీడు హెల్త్ క్లీనిక్‌లో సోమవారం వైద్య పరీఓల రికార్డును అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఖాదర్‌వల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వైద్య పరీక్షల రికార్డును పరిశీలించి మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టీబీ రోగులు గురించి క్షయ వ్యాధిపై సిబ్బందిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ఓపీ గురించి,ఇక్కడ చేసే పరీక్షల గురించి, సరఫరా చేసే మందుల గురించి ఆయన ఆరాతీశారు. ఈ కాన్సెప్ట్‌లో పాల్గొనే సిబ్బంది నమోదు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి.మఠం వైద్యాధికారి మఠం వైద్యాధికారి సంపత్‌కుమార్, పలుగురాళ్ల పల్లె వైద్యాధికారి ఎంఎస్ చెన్నకేశవ రావు, వైద్య సిబ్బది పాల్గొన్నారు.

డాక్టర్ కేర్‌ను ప్రారంభించిన సినీనటి మెహ్రీన్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని గాంధీరోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ కేర్ హోమియో పతి హాస్పిటల్‌ను సినీనటి మెహ్రీన్, డైట్ స్పెషలిస్ట్ డా.వీరమాచినేని రామకృష్ణలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి వైద్యంలో అన్ని రకాల రోగులకు చికిత్సలు అందిస్తూ డాక్టర్ కేర్‌ను మరింతగా విస్తృతం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ కేర్ అనేక బ్రాంచ్‌లను ఏర్పాటుచేసి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 56వ బ్రాంచ్‌ను ప్రొద్దుటూరులో ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలకు డాక్టర్ కేర్ సేవలు అందించే దిశగా ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు కూడ హోమియోవైద్యం పట్ల మరింత మక్కువ చూపుతున్నారని, జబ్బు పూర్తిగా నయం కావాలంటే హోమియోవైద్యం సరైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏఎం రెడ్డి, సీఈఓ సృజన, మేనేజర్ చాంద్‌బాష, సిబ్బంది పాల్గొన్నారు.

డిపిఎస్‌లో ఏక్తా దివస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక చిన్నచౌక్ లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎన్సిసి క్యాడేట్స్ జాతీయ సమైక్యత దినోత్సవం ఏక్తా దివస్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యత యొక్క ఆవశ్యకత పై వక్రత పోటీలు, వ్యాసరచన పోటీలు మరియు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కడప పట్టణంలో విద్యార్థులు, అధ్యాపకులు 3కిమీ నిర్వహించారు. విద్యార్థులందరి చేత పాఠశాల డైరెక్టర్ ఎం వివేకానంద రెడ్డి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, డీన్ శివకుమార్, సంధ్య రెడ్డి, పి ఈ టి జయ చంద్ర, లక్ష్మయ్య, జవహర్, శివశంకర్, ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమైక్యతా ర్యాలీకి విశేష స్పందన

విశాలాంధ్ర -పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి విశేష స్పందన లభించింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, సీఐ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి సమైతాభావాన్ని చాటారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, కౌన్సిలర్ లు కోడి రమణ, పార్నపల్లె కిషోర్, డేనియల్, కొండల్ రావు, ఆర్ఐ సుజిత్ కుమార్, వసతి గృహాల సాంఘిక సంక్షేమ అధికారులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..



తొండూరులో సోమవారం ఎస్ఐ హనుమంత్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ అన్బురాజన్, పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ సమైక్యాతా ర్యాలీ నిర్వహించినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా బాలుర హాస్టల్ విద్యార్థుల ఆధ్వర్యంలో రన్నింగ్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం తొండూరు బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ వీలినాదీషుడు పటేలని ఉక్కు సంకల్పం ఆయన నైజం నిర్భీతి ఆయన తత్వమన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని స్వాతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన రూప శిల్పి అని కొనియాడారు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ పటేల్ కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. విశాల భారతావనిని ఆవిష్కరించిన రాజకీయ దురంధరుడు కిషోర్ కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ ఫరుక్ విద్యార్థులు పోలీస్ సిబ్బంది రామాంజనేయులు ఓబులేసు ఎస్‌పిఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు:డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నగరం లోని ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. సోమవారం నగరంలోని 14 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కె.బాబు ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్ సచివాలయం-1 పరిధిలోని ప్రకాష్ నగర్ ఎ.టి.ఎం. వీధి, ఎన్టీఆర్ నగర్, చంద్ర మౌళి నగర్ లలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర 14 వ డివిజన్ కార్పొరేటర్ కె. బాబు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, వైకాపా నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

శివ నామస్మరణాలతో మార్మోగిన శైవక్షేత్రాలు

విశాలాంధ్ర-సిద్దవటం : మొదటి కార్తీక సోమవారం పర్వదినాన భక్తుల శివ నామస్మరణాలతో సైవక్షేత్రాలు మార్మోగాయి. సిద్దవటం రేంజ్ లోని లంకమల అభయారణ్యంలో వెలసిన నిత్యపూజకోన, కపర్తీశ్వరకోన, లంక మల్లేశ్వర స్వామి జ్యోతి సిద్దవటేశ్వర స్వామి, సిద్దవటం లోని శివాలయం, కనుములోపల్లి సమీపంలోని నీలకంటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహిళా భక్తులు తమ నోములు నోచుకోని, మొక్కులు వున్న వారు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా స్వామి వారికి కాయా కర్పూరాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిత్యపూజకోనలో వెలసిన నిత్యపూజయ్య స్వామిని దర్శించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలి వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మెన్ కొండారెడ్డి, కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలిపారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపనోత్సవం ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్

విశాలాంధ్ర - కమలాపురం : భారతదేశంలో స్వాతంత్రం కోసం, కార్మికుల హక్కుల కోసం 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఏఐటియుసి ఆవిర్భవించిందని ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి.రాణి, పి.చంద్రశేఖర్‌లు అన్నారు. సోమవారం ఏఐటీయూసీ 103 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని కమలాపురం నగరంలోని సమీపంలోని క్రాన్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ సంపదను కార్పొరేట్లకు దోచిపెటోడుతు,ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతూ ఆదాని, అంబానీ లకు కట్టపెడుతూ, బ్రిటిష్ కాలంనాటి కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తున్న మోడీ విధానా లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీదేవి భారతి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అమ్ములు మరియమ్మ అనిత ఈశ్వరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ జయంతి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ యస్.కె వల్లి, మేనేజింగ్ డైరెక్టర్ మాధవరెడ్డి, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ ఆదేశాల మేరకు సర్దార్ వల్లభాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏక్‌తా వివాస్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొదటి హోంమంత్రి, ఉపప్రధానిగా పటేల్ దేశానికి సేవలు అందించారని అన్నారు. పాకిస్తాన్ నుండి పంజాబ్ మరియు ఢిల్లీకి పారిపోతున్న విభజన, శరణార్థుల కోసం సహాయక చర్యలు నిర్వహించి శాంతిని పునరుద్ధరించడానికి కృషి చేశారని అన్నారు. ఆయనకు భారత దేశపు ఉక్కు మనిషి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఎర్రంపల్లి రవి, అధ్యాపకులు బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో బాలుడు అరెస్టు

విశాలాంధ్ర-రాజుపాలెం : రెండు రోజుల క్రితం రాజుపాలెం మండల పరిధిలోని కొర్రపాడు గ్రామ సమీపంలోని ఓ మహిళను చంపుతానని బెదిరించి ఆమె వద్ద ఉన్న నగలు చోరీ చేసిన బాలుడిని అదుపు లోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాజగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరంలో ఉపయోగించిన కారు, బంగారు చైన్, రెండు చెవి కమ్మలు. ఒక ఉంగరం స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 32 గ్రాముల బంగారు వస్తువులు రూ.లక్షా 50 వేలు విలువ చేస్తాయన్నారు. ఆ బాలడిని జ్యువెనల్ జస్టిస్ బోర్డులో హాజరుపరిచినట్లు ఎస్ఐ చెప్పారు. ఈ కేసును చేధించిన రాజుపాలెం ఎస్ఐ రాజు గోపాల్, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అన్బురాజన్, ప్రొద్దుటూరు డీఎస్పీ ప్రేరణా కుమార్, రూరల్ సీఐ మధుసూదన్ గౌడ్ అభినందించారు.

రూ.5లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-మైదుకూరు : మండలం తువ్వపల్లె కూడలి వద్ద అక్రమంగా తరలిస్తున్న రూ.5,02,000 విలువైన గుట్కా ప్యాకెట్లను ఆదివారం స్పెషల్ ఎన్ ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) అధికారులు పట్టు కున్నారు. కూడలి వద్ద ఎస్ఈబీ సీఐ లలితాదేవి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో గుట్కా ప్యాకెట్ల మూటలు కనిపించాయి. వాహనంతో సహా 17 సంచుల్లో ఉన్న గుట్కా ప్యాకెట్లను అధికారులు స్వాధీనం చేసు కున్నారు. ఇందుకు సంబంధించి బి.మఠం మండలం కమ్మవారిపల్లెకు చెందిన కొమ్మనేని భగీరథ, బోయపాటి బాలకృష్ణలను అదుపులోకి తీసుకు న్నట్లు ఎస్ఈబీ సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు రూ.5,02,000 విలువ చేస్తాయని పేర్కొన్నారు. ఎస్ఈబీ ఎస్ఐ వరుణ్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ ఫయాజ్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

నోటీస్ బోర్డులో రైతుల ఈ-క్రాప్ నివేదికలను

విశాలాంధ్ర-చాపాడు : రైతు భరోసా కేంద్రాల్లో రైతుల ఈ-క్రాప్ నివేదికలను బహిర్గతపరిచామని మండల వ్యవసాయాధికారి ఇ.మ్యాగి తెలిపారు. మండలంలోని 15 గ్రామ సచివాల యాల పరిధిలో ఉన్న ఆర్‌బీకేల్లో రైతు వివరాలతో కూడిన నివేదికలను నోటీస్ బోర్డులో పొందుపరిచామన్నారు. వీటిని రైతులు పరిశీలించుకుని ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా మార్పులు, చేర్పులు చేయాలన్నా ఈ నెల 31వ తేదీ లోపల రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ అసిస్టెంట్లను సంప్రదించి, సరిచే సుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 13,886 ఎకరాలలో 6809 మంది రైతులు వివిధ రకాలైన పంటలను సాగు చేసుకున్నారని ప్రతి పంటను నమోదు చేశామని ఏఓ తెలిపారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర -యర్రగుంట్ల : మండల పరిధిలోని ఆర్టీపీపీలో సోమవారం ఏఐటీ యూసీ 103వ ఆవిర్భావ వేడుకలను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని అయిన ముంబై నగరంలో పురుడుపోసుకున్న ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా ఎన్నో ఉద్యమ పోరాటాలు నిర్వహించి కార్మికులకు మెరుగైన సౌకర్యాల కోసం కృషి చేసిన చరిత్రను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎం.గంగాధర్, ఎస్.వెంకటరమణ, నూర్‌బాష, నరసింహులు, రవికుమార్, సుబ్బరాయుడు, చంద్రశేఖర్, సాంబశివారెడ్డి, రాము, శేఖర్, శివన్న, దస్తగిరి, ప్రసాద్, రాము, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొనగా అలాగే ఎర్రగుంట్లలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ కార్మిక నేత సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి భవానీ శంకర్, ఏఐటీయూసీ నాయకులు ఓబుల్‌రెడ్డి, నారాయణ, దానం, షంషీర్, సంజీవ్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

Indiabulls ASSET RECONSTRUCTION ఇండియాబుల్స్ ఎస్సెట్ రీకనస్ట్రక్షన్ కంపెని లిమిటెడ్
వన్ ఇంటర్‌నేషనల్ సెంటర్, టవర్-1, 4వ అంతస్తు, సేనాపతి బాపత్‌మార్గ్, ఎల్ఫిన్ స్టోన్ రోడ్, ముంబాయి-400013

(Rule8(1)) స్వాధీన ప్రకటన (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (54 of 2002) యొక్క 9వ రూలుతో చదువుకోవలసిన సెక్షన్ 13(12) పరిధిలో ఇండియాబుల్స్ అసెట్ రీకనస్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ అధీకృత అధికారి ఋణగ్రహీత అయిన **మెసర్స్ ఆటమ్ గ్యాస్ సర్వీసెస్, సహ ఋణగ్రహీతలు / హామీదారులు : శ్రీమతి పాలెంపల్లి ప్రీతి, శ్రీ లేవక విజయభాస్కర్ రెడ్డి, శ్రీమతి పోతుల భార్గవి** గార్లను నోటీసులో తెలిపిన తేది. 29-02-2020 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ॥ **58,51,399.94** పై (**అక్షరములా యాభై ఎనిమిది లక్షల యాభై ఒక్కవేయి మూడు వందల తొంభై తొమ్మిది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే**) తోపాటు కాంటాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు పూర్తి చెల్లింపు చేయువరకు సంభవించు ఇతర ఖర్చులు, ఛార్జీలు, వ్యయములు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు **తేది. 06-03-2020**న జారీచేసినారు.

పైన తెలిపిన ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత & సహ ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 9వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద ఇండియాబుల్స్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, అధీకృత అధికారి తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువన వివరించిన ఆస్తిపై **తేది.28.10.2022**న స్వాధీనత తీసుకున్నారు.

ఋణగ్రహీత & సహ ఋణగ్రహీతలు / హామీదారులను ప్రత్యేకంగా యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా, ఈ క్రింది సెక్యూర్డ్ ఆస్తులు / స్థిర ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలు ఏవైననూ ఇండియాబుల్స్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ఇండియాబుల్స్ ARC -IX ట్రస్టయొక్క ట్రస్టీకు చెల్లించవలసిన మొత్తం **తేది. 29-02-2020** నాటికి చెల్లించవలసిన మొత్తం రూ॥ **58,51,399.94** పై (**అక్షరములా యాభై ఎనిమిది లక్షల యాభై ఒక్కవేయి మూడు వందల తొంభై తొమ్మిది రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే**) తోపాటు కాంటాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు పూర్తి చెల్లింపు చేయువరకు సంభవించు ఇతర ఖర్చులు, ఛార్జీలు, వ్యయములు చెల్లింపునకు లోబడి నిర్వర్తించవలెను.

సెక్యూర్డ్ ఆస్తుల వివరములు : **పాలెంపల్లి ప్రీతి, తండ్రి పాలెంపల్లి సుబ్బారెడ్డి గారికి చెందిన ఆస్తి (క్రయదస్తావేజు నెం. 6458/2017, తేది. 06-12-2017) షెడ్యూలు ఆస్తి నెం. I** : కడప జిల్లా, కడప జాయింట్ సబ్‌రిజిస్ట్రార్, కడప మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ముత్రాసుపల్లె ఏరియా, చిన్నచౌక్ గ్రామం, వార్డు నెం. 40, వార్డు నెం.5, పాత డోర్ నెం. 5/27-13, కార్పొరేషన్ డోర్ నెం. 40/27-13, సర్వే నెంబర్లు 695/2లో ఎకరా 0.18 సెంట్లు, 695/3 లో 0.20 సెంట్లు కలిగిన మొత్తం 108.33 చ॥గ॥ల ఇల్లు. **హద్దులు :** తూర్పు : ఇతరుల యొక్క ఇల్లు, పడమర : రాస్తా, ఉత్తరం : కృష్ణమూర్తి గారి ఇల్లు, దక్షిణం : ఇ.సుబ్బారాయుడు ఆచారి ఇంటి తర్వాత వారసందు.

శ్రీమతి పోతుల భార్గవి, భర్త లేవక విజయభాస్కరరెడ్డి గారికి చెందిన ఆస్తి (క్రయదస్తావేజు నెం. 5388/2015, తేది. 03-11-2015) షెడ్యూలు ఆస్తి నెం. II : కడప జిల్లా, కడప జాయింట్ సబ్‌రిజిస్ట్రార్, కడప మున్సిపల్ కార్పొరేషన్, కడప రూరల్, గూడూరు గ్రామం, వార్డు నెం.5, గూడూరు గ్రామం ఫీల్డ్స్, సర్వే నెం.316/ఎ3లో ఎకరా 0.25 సెంట్లలో ఉత్తరం వైపున 0.12 1/2 సెంట్లు లేదా 0.050 హెక్టార్లు లేదా 605 చ॥గ॥ల ఖాళీ ఇళ్లు. **హద్దులు :** తూర్పు : బుగ్గ వంక రోడ్డు, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : గండ్లవల్ల యొక్క ఆస్తి, దక్షిణం : అప్లికెంట్ యొక్క ఆస్తి.

శ్రీమతి పోతుల భార్గవి, భర్త లేవక విజయభాస్కరరెడ్డి గారికి చెందిన ఆస్తి (క్రయదస్తావేజు నెం. 5389/2015, తేది. 03-11-2015) షెడ్యూలు ఆస్తి నెం. III : కడప జిల్లా, కడప జాయింట్ సబ్‌రిజిస్ట్రార్, కడప మున్సిపల్ కార్పొరేషన్, కడప రూరల్, గూడూరు గ్రామం, వార్డు నెం.5, గూడూరు గ్రామం ఫీల్డ్స్, సర్వే నెం.316/ఎ3లో ఎకరా 0.25 సెంట్లలో దక్షిణం వైపున 0.12 1/2 సెంట్లు లేదా 0.050 హెక్టార్లు లేదా 605 చ॥గ॥ల ఖాళీ ఇళ్లు. **హద్దులు :** తూర్పు : బుగ్గ వంక రోడ్డు, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : అప్లికెంట్ యొక్క ఆస్తి, దక్షిణం : ఎస్.మైనుద్దిన యొక్క ఆస్తి.

తేది : 28-10-2020
ప్రదేశం : కడప

సం/- అధీకృత అధికారి
ఇండియాబుల్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
(Acting as Trustee of Indiabulls ARC IX Trust)

శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయము
అరకట వేముల (గ్రా), రాజుపాలెం (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT No. P1/4985607/2021 Dt:28.12.2021.
దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైటును చూడగలరు.
ఇట్లు,
ధర్మకర్త

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

రాయలసీమ ప్రజలు అమరావతినే రాజధానిగా కోరుకుంటున్నారు:దొమ్మలపాటి

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : రాయలసీమకు రాజధాని అవసరం లేదన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వ్యాఖ్యలపై టిడిపి మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మండిపడ్డారు.సోమవారం స్థానిక నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధాని కాదని రాయలసీమకు 1000 కిలోమీటర్లు దూరంలో ఉన్న విశాఖను రాజధాని చేస్తే సామాన్యులు వెళ్లి రావడం సాధ్యమేనాయ అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాయలసీమ ప్రజలు ముక్తకంఠంతో అమరావతే రాజధాని అని కోరుకోవడం జరుగుతుందని వెల్లడించారు.దీనిపై అవసరమైతే వైకాపా ఎమ్మెల్యేలుగా వున్న నియోజకవర్గాలలోనే ప్రజల వద్దకు వెళ్లి,ప్రజలనే అడుగుదామని సవాల్ విసిరారు.అప్పుడే ప్రజలు అమరావతిని కోరుకొంటున్నారా లేదా విశాఖ కావాలను కొంటున్నారా అనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరిగేలా కంపెనీలు ఏర్పాటు చేసి తదనంతరం,మూడు రాజధానుల గురించి ఆలోచించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు,టిడిపి నాయకులు కాశీ శ్రీరామ్,వేల్పుల వెంకటేష్,విజయమ్మ,కత్తి లక్ష్మన్న,మేకల రెడ్డి శేఖర్ తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఇంటి ముందుకే వైద్యం: మెడికల్ ఆఫీసర్

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: కుటుంబ వైద్యుడి విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇంటి ముందుకే వైద్య సదుపాయాన్ని తెచ్చిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖ బేగం అన్నారు. సోమవారం తవళం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు జ్వాలా వ్యాప్తి పట్ల అవగాహన కలిగించడం జరిగిందన్నారు. వృద్ధులకు బిపి, షుగర్, ప్రాథమిక పరీక్షలు ను నిర్వహించనున్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వర్షాకాలంలో నీరు కలుషితమవుతున్నందున నీటిని కాచి తాగాలని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది మురికి కుంటల్లో లార్వా వృద్ధి చెందకుండా అబేట్ ను పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి కరుణ, ఏఎన్ఎం సిద్ధమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - బి.కొత్తకోట : భారతదేశపు మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘమైన ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియుసి బి.కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఎఐటియుసి నియోజకవర్గపు కార్యదర్శి బి.వేణుగోపాల్ రెడ్డి జెండాను ఎగురవేశారు.కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గౌరవాధ్యక్షులు ఎస్.మనోహర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్ లు మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించే హక్కు కోసం,అణచివేత,వివక్షతలకు గురవుతున్న శ్రామిక వర్గాల ప్రగతి కోసం, వేతనాలు,వసతి,విద్య, వైద్యం,ఉపాధి,సాంఘిక న్యాయం,సామాజిక భద్రత,పింఛన్లు,పి.ఎఫ్,భీమా తదితర సదుపాయాల రక్షణ కోసం,ప్రజాస్వామ్యం, లౌకికవాదం,రాజ్యాంగ విలువలు, సకల కష్టజీవుల హక్కుల రక్షణ కోసం,కార్మిక వర్గ ఐక్యత కోసం,మతోన్మాద,కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరు కొనసాగిస్తామని వారన్నారు. కార్మిక వర్గమంతా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎం.అష్రఫ్అల్లి,ఎస్.తంబయ్య శెట్టి లు,కార్మిక సంఘాల నాయకులు హెచ్.షమీవుల్లా, ఎన్.జవహర్ బాబు,చౌడప్ప,గంగులప్ప, బాల.కుమార్,గఫూర్ పెదరాయుడు,కుమార్ రెడ్డి,కార్పెంగ్ ప్రసాద్,దుమ్ము బాబు,రిక్షా గంగులప్ప,రెడ్డప్ప,రియాజ్,షబ్బీర్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ఏఐటీయూసీ జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ సంపదను కార్పొరేట్లకు దోచిపెటోడుతు, ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ ఆదాని, అంబానీలకు కట్టపెడుతూ, బ్రిటిష్ కాలంనాటి కార్మికుల హక్కులను చట్టాలను కాలరాస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.కార్మికుల సమస్యల కోసం నిరంతరం 102 సంవత్సరాల కాలంలో ఎన్నో చట్టాలను, హక్కులను సాధించి పెడుతూ ముందుండి పోరాటం చేస్తూ ఇప్పటికి సంఘాలు నిర్మిస్తున్న ఏకైక సంఘం ఏఐటియుసి ఒకటే అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య, ఏఐటియు సి జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, లగేజ్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వర నాయుడు , బ్రహ్మయ్య, బలిజపల్లి శ్రీను, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఉదయం అయా ప్రాంతాల బాధ్యుల అధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ టోల్గేట్ దగ్గర, ఉపసర్పంచి తోట శివసాయి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, రైల్వేస్టేషన్ వద్ద ఎన్జీవో అధ్యక్షులు రవివర్మ, రాఘవరాజుపురం సబ్ స్టేషన్ వద్ద మురళి, పుల్లంపేట మండల కేంద్రంలో అంగన్వాడి యూనియన్ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ సరోజమ్మ, ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద మురళి,ఏపిఎండిసి వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్ఐ శివ, త్రివేణీ సంస్థ వద్ద కలిశెట్టి నాగరాజు, ఏఐటియుసి జెండా ఆవిష్కరించారు.సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున,పాండురంగయ్య,ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి రాజబోయిన రాజమ్మ, ఏపిఎండిసి ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్ తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామల ఏకగ్రీవం

విశాలాంధ్ర-కెవి. పల్లి : రాయచోటిలో నిర్వహింపబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశంలో అన్నమయ్య జిల్లా, మహిళ విభాగంఅసోసియేట్ ప్రెసిడెంట్‌గా గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామల ఎకగ్రీవంగా ఎన్నికైనారు. ఈసందర్భంగా డాక్టర్ శ్యామల మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలలోని మహిళ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ, కార్యదర్శి ఆస్కార్ రావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి గురుప్రసాద్ మరియు ఉద్యోగులు డాక్టర్ శ్యామల ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిస్వార్ధ సమాజ సేవలకు లభించిన గౌరవం

- బీఏ రాజుస్వామికి అమానత్ సేవా సొసైటీ సత్కారం

విశాలాంధ్ర - మదనపల్లె రూరల్ : మదనపల్లి పట్టణంలోని పావని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,వంశ పారంపర్య ఆయుర్వేద వైద్యులు బీఏ రాజు స్వామి సేవలను గుర్తించి రాయచోటికి చెందిన అమానత్ సేవా సొసైటీ మెమెంటో సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది.ఆదివారం రాయచోటి నారాయణ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అతావుల్లా, జల్లాన్ బాషా,అధ్యక్షులు హబీబుర్ రహమాన్ల ఆధ్వర్యంలో సన్మానం జరిగింది.ఈ సందర్భంగా రాజు స్వామి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి,సన్మానించడం సంతోషంగా ఉందన్నారు.ఇందుకుగాను సొసైటీ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమం త్వరలోనే నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

వీరభద్రాలయంలో కార్తీక సోమవారం పూజలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: హిందువుల పవిత్ర మాసమైన కార్తీక మాసోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్రలయంలో మొదటి కార్తీక సోమవార పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్ పర్సన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శంకరయ్య,కృష్ణయ్య స్వాముల వేదమంత్రాల మధ్య ఆలయ ప్రాంగణంలోని అఘోరలింగేశ్వరుడిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి అఘోర లింగేశ్వరుడికి దీపాలు వెలిగించి,పూజలు నిర్వహించి,కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తెచ్చుకున్నారు.

సర్దార్ వల్లభాయి పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుందాం:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయి పటేల్ జాతి సమైక్యతకు కృషి చేసిన మహనీయుడుని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందు కు సాగాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పేరేడ్ మైదానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' పురస్కరించుకొని సర్దార్ వల్లభాయి పటేల్ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ... భారతదేశ ఏకీకరణకు కృషి చేసిన మహనీయ వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వతంత్ర్యంగా ఉన్న సంస్థానాలన్నింటిని దేశంలో విలీనం చేసి సుస్థిర దేశంగా తయారు చేయడంలో సర్దార్ వల్లభాయి పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. జాతీయ సమైక్యతకు తన వంతు తోడ్పాటును అందించాలన్నారు. విద్యార్థులు కూడా దేశం మనకేమిచ్చిందని కాకుండా దేశానికి మనం ఏం చేశామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. అనంతరం ఏఎస్పి డాక్టర్ రాజ్ కమల్ జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ (రాష్ట్రీయ ఏక్తా దివస్) అందరి చేత చేయించారు. పోలీస్ పేరేడ్ మైదానంలో జాతీయ సమైక్యతా పరుగును కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. మైదానం నుండి సమీపంలోని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ వరకు అక్కడి నుంచి తిరిగి పోలీస్ పేరడ్ మైదానం వరకు ఏక్తా రన్ (రన్ ఫర్ యూనిటీ) కొనసాగింది. ఈ పరుగులో కలెక్టర్, ఎస్పీ, ఎస్పీలు పాల్గొన్నారు. ఏక్తా రన్ (రన్ ఫర్ యూనిటీ) పరుగులో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన వారికి కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు. జాతీయ సమైక్యతా పరుగులో పోలీసు సిబ్బంది, ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి:ఎస్పీ

విశాలాంధ్ర-నందలూరు :: భారతరత్న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేలు ఈ తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎస్సై మైనుద్దీన్ అన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకొని సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ నుండి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వరకు విద్యార్థులతో కలిసి 2కే రన్ లో ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భార్డోలి సత్యాగ్రహం, కిసాన్ ఉద్యమాల ద్వారా తెల్ల దొరలను గడగడలాడించిన సర్దార్, స్వతంత్ర భారత తొలి హెూంశాఖ మంత్రిగా, స్వదేశీ సంస్థానాలవిలీన కర్తగా, భారత రాజ్యాంగ రచనలో ప్రాథమిక హక్కుల కమిటీ చైర్మన్ గా, సాహసోపేత పాత్ర పోషించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాయక్, హెడ్ కానిస్టేబుల్ పరమేశ్వర్, పోలీసులు నరసయ్య, రామకృష్ణ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరులో ఏఐటీయూసీ103వ దినోత్సవం ఏఐటియుసి కార్య దర్శి నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తొలుత ఏఐటియుసి జండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ తొలి నుంచి కార్మికుల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక సమస్యలపై పోరాడి సమస్యలను పరిష్కరించుకున్న ఏకైక సంఘం ఏఐటియుసిదేనని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు స్కీం వర్కర్స్ యశోద రత్నమ్మ పద్మావతమ్మ సరస్వతి రెడ్డమ్మ కాంతమ్మ శాంతి భాయ్ రమణమ్మ రమాదేవి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది: ఎస్సై

విశాలాంధ్ర-పీలేరు : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాలలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో అన్నమయ్య జిల్లా డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పీలేరు అర్బన్ ఎస్ఐ నరసింహుడు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం ప్రజలకు రక్షణ కవచముల కాపాడుతూ ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించ కుండా తమ తమ విధులను నిర్వర్తిస్తూ ఈ ఎందరో పోలీసులు అమరులు అయినారని తెలిపారు అలాంటి అమర పోలీసుల సం స్మరణవారోత్సవాలలోరక్తదానం చేయడం గొప్పదని పేర్కొన్నారు.

ఏక్తా దివస్ ర్యాలీ

విశాలాంధ్ర రామాపురం : భారత దేశం మొదటి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంద ర్భంగా సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్కూల్ నుండి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ మీదగా మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఔన్నత్యానికి ఏకత్వంలో భిన్నత్వం కోసం చేసిన కృషిని పలువురు వక్తలు శ్లేషించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిసే బుల్ శివశంకర్ రాజు. రమేష్ వెంకటేశ్వర స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెయ్య దూడల ఉత్పత్తి పథకంపై పశువుల రైతులకు అవగాహన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పెయ్య దూడల ఉత్పత్తి పథకంపై పశువుల రైతులకు అవగాహన కల్పించాలని పశు సంవర్ధక శాఖ డిడి శ్రీనివాస నాయుడు పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి బస్సు సంవర్ధక శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పశువైద్య అధికారులకు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్య పెయ్య దూడల ఉత్పత్తి పథకం ప్రవేశపెట్టిందన్నారు పాడి పశువుల రైతులు అవగాహన కల్పించాలన్నారు. లింగ నిర్ధారణ వీర్యమును 99శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ ఏరియా కణాల వల్ల కేవలము ఆడదూడలు మాత్రమే ఉత్పత్తి అవుతాయని ఆయన అన్నారు. రైతుల ఒప్పందం ప్రకారం వీర్య నాళికను ప్రభుత్వం ఒక్కొక్క సూటి సూది 675 అవుతుందని రెండు సూదులు పశువులకు వేయించాలని ఆయన తెలిపారు. రైతు మాత్రం 500 రూపాయలు చెల్లించి రెండు కట్టు సూదులు వేయించుకోవచ్చు అన్నారు. టిఎంఆర్ దానామృతం లక్కిరెడ్డిపల్లి డివిజనకు 26 టన్నులు వచ్చిందని 30శాతం సబ్సిడీతో రైతులు దానాను తీసుకోవచ్చు అన్నారు. అలాగే గడ్డి గింజలు మొక్కజొన్న ,జొన్న, అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు రైతులకు 5 కేజీల ప్యాకెట్ 85 రూపాయలతో ప్రభుత్వం అందిస్తుందన్నారు దీనికి 75 శాతం సబ్సిడీ ప్రభుత్వ ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఏ. డి .హెచ్, ఉత్తన్న, పశు వైద్యులు మాధవరెడ్డి, మహేష్, విష్ణువర్ధన్ రెడ్డి, కీర్తన, జేవిఓలు ఎల్ఎస్ఏలు ఏహెచ్‌లు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు :ఎస్పీ

రూ.9 లక్షల విలువైన ఎర్రచందనం స్వాధీనం - 5 మంది కూలీలు అరెస్టు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పరిధిలో ఆదివారం పోలీసులు రూ. 9 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రాయచోటి పేరేడ్ గ్రౌండ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఓబుళవారిపల్లె అటవీ ప్రాంతంలో 29 దుంగలు , వై కోట అటవీ ప్రాంతంలో మరో 3దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఎర్రచందనం దుంగలను రహస్యంగా తరలించేందుకు ప్రయత్నం చేస్తున్న 5 మంది దుండగులను అరెస్టు చేశామన్నారు. అరెస్టు అయిన వారిలో నందలూరుకు చెందిన రవి , వెంకటపతి , పెనగలూరుకు చెందిన యానాదయ్య , ఓబుళవారిపల్లెకు చెందిన సుబ్రమణ్యం , రమేష్ లు ఉన్నారు. అయితే వెంకటపతి ఇప్పటికే పీడి యాక్ట్ కేసులో అరెస్టు అయ్యి , జైలు శిక్ష అనుభవించి ఉండటం విశేషం. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన కోడూరు సీఐ విశ్వనాథ రెడ్డి, ఓబుళవారిపల్లె ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఎర్రచందనంతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎఎస్పీ రాజ్ కమల్ పాల్గొన్నారు.

దళితుల భూములను కబ్జా చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: నియోజకవర్గం పెనగలూరు మండలంలోని ఎన్ఆర్ పురం హరిజనవాడకు చెందిన భూములను కబ్జా చేసిన రామలింగయ్య స్వామిని వెంటనే అరెస్టు చేసి న్యాయ విచారణ జరిపి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు. సోమవారం చిన్నయ్య ఎన్.ఆర్ పురానికి వెళ్లి బాధితులతో మాట్లాడి రామలింగయ్య స్వామిని పెనగలూరు తాసిల్దార్ కార్యాలయానికి పిలిపించి అక్కడే మాట్లాడడం జరిగిందన్నారు. మా భూములు మాకే ఇవ్వాలని అడిగిన దళిత మహిళలని కూడ చూడకుండా రామలింగయ్యస్వామి రాజకీయ పలుకుబడిని చూసుకుని వినలేని భాషతో దళిత మహిళలను మాట్లాడి కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేసిన రామలింగయ్యస్వామి పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ౦ నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కన్వీనర్ కేశం ప్రసాద్, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడి శివయ్య, పెనగలూరు మండల సహాయ కార్యదర్శి లక్ష్మినారాయణ,దళిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి పంచాయతీ అన్నదానం వారిపల్లె సమీపంలో రాయచోటి రాజంపేట రహదారిలో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని సుండుపల్లె ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో స్వాధీన పరుచుకున్నారు. టాటా సుమోలో ఇరవై నాలుగు మూటల బియ్యాన్ని తరలిస్తున్న పక్కా సమాచారం మేరకు చిన్న గొల్లపల్లె పంచాయతీ నాయునివారిపల్లెకు చెందిన శివయ్యను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

కోళ్ల పెంపకం మహిళలకు లాభదాయకం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేస్తున్న కోళ్ల పెంపకం ఎంతో లాభసాటిగా ఉంటుందని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వెలుగు సిబ్బందితో కలిసి డ్వాక్రా మహిళలకు సబ్సిడీ ద్వారా మంజూరైన కోళ్లను, దానాను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలానికి 31 యూనిట్లు మంజూరయ్యాయి అన్నారు. ఆసక్తిగల డ్వాక్రా మహిళ సంఘాలు స్థానిక వెలుగు కార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకుని కోళ్ల పెంపకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, రాజబాబు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వినోద్ కుమార్, ఏపిఎం నిరంజన్, వెలుగు సీసీలు, వైఎస్ఆర్పిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ రన్ ప్రారంభించిన ఎస్ఐ



విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా యూనిటీ రన్ ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎస్ఐ రామకృష్ణ ఈప్రతిజ్ఞచేసిప్రారంభించారు. సుండుపల్లె పోలీస్ స్టేషన్ నుండి తిమ్మసముద్రం ఆంజనేయస్వామి దేవాలయం వరకు రెండు కిలోమీటర్ల పరుగు పందాన్ని పూర్తిచేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎస్సై రామకృష్ణ చేతుల మీదుగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు పాత్రికేయులు విద్యావంతులు యువత తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా రాష్ట్రీయా ఏక్తా దివాస్

విశాలాంధ్ర - కురబలకోట : అంగళ్లు వద్ద గల మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎఎస్ఎస్ విభాగము వారు రాష్ట్రీయా ఏక్తా దివాస్‌ను నిర్వహించారు.నేషనల్ యూనిటీ డేను పురస్కరించుకొని, సర్దార్ వల్లభాయ్ పటేల్ మన దేశానికి చేసిన సేవల గురుంచి విద్యార్థులకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ వివరించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని విడొగ ట్టాలనే బ్రిటిష్ వారి చేసిన కుట్రలను పటేల్ విఫలం చేసి,అఖండ భారత్ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ మరియు డిబేట్ పోటీలలో వై.కీర్తన,సైడ్ ఫైజాన్,రోషన్ రావు,నిషాల్ వ్యాస రచన పోటీలలో జి.నందిని,డి.నందిని మరియు వైష్ణవిలు గెలుపొం దినట్లు ఆయన అన్నారు.గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అంద జేశారు.ఈ కార్యాక్రమంలో అసోసియేట్ డీన్ ఆర్‌డి డాక్టర్ తులసీ రామ్ నాయుడు,కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నీళ్లు ఇండ్లలో వస్తున్నాయి

కౌన్సిల్ సాధారణ సమావేశ సభ్యులు డిమాండ్



విశాలాంధ్ర- మదనపల్లి: మున్సిపల్ సర్వ సభ సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మనోజ్ కిరణ్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు అజెండాలోని కౌన్సిల్ సభ్యులు వివిధ అంశాలపై ఆమోదించారు. చర్చల్లో భాగంగా 23వ కౌన్సిలర్ గిరిజా సాయి తమ వార్డు నందు డ్రైనేజీ నీళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని పలుమార్లు అధికార్ల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించకపోవడం దారుణమని సభ దృష్టికి తెచ్చారు. అలాగే ఇలాంటి సమయాలలో కూడా తమ వార్డు సభ్యులు నీరు కొంటున్నారని మా వార్డు ప్రజలు చేసుకున్న పాపమేమిటి అని నిలదీశారు. అదేవిధంగా తమ వార్డుకు అడ్మిన్ గా ఉదయం నియమించి సాయంత్రానికే రద్దు పరచ ఆవశ్యకత ఏం వచ్చిందో తెలపాలని నిలదీశారు. స్పందించిన చైర్మన్ తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి మాట్లాడుతూ పట్టణంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా తక్షణమే మ్యాన్ పవర్ పెంచాలని అలాగే మదనపల్లి పురపాలక సంఘం పరిధిలో కాపురం ఉంటున్న మాజీ సైనికుల ఆస్తి పన్ను మినహాయింపు పై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు

దేశం ఎల్లప్పుడు ఐక్యతగా ఉండాలి:సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారతదేశం ఎల్లప్పుడు ఐక్యతగా ఉండాలని సిఐ ఎన్. విశ్వనాథరెడ్డి పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి ఆధ్వర్యంలో సోమవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట సర్దార్ వల్లభాయ్ పటేల్ కు అంజలి ఘటించి ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కర్తవ్యాన్ని నెరవేర్చడంతోపాటు దేశ సమగ్రత సమైక్యతల పరిరక్షణకు మనమందరం కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజమైన నివాళి అన్నారు. ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్, విక్టరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు బ్రహ్మానందరెడ్డి, సుమన్, బ్లాకోట్ అనిల్ కుమార్, మహిళా కానిస్టేబుల్ రాధిక రెడ్డి, గ్రామ సచివాలయ మహిళా పోలీసులు, ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మాస్టర్ మౌల తదితరులు రన్నింగ్ లో పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

విశాలాంధ్ర - వాల్మీకిపురం : క్షయ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం కావాలని వాల్మీకిపురం టిబి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు అన్నారు. సోమవారం వాల్మీకిపురంలో గ్రామీణ ఆరోగ్య అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విహెచ్ సీహోలు తమ పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, అలాగే వారికి వైద్య సేవలపై అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక సేవకులను కనుగొని వారిని ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ మురళి , సూపర్వైజర్ నాగిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి కృషి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: బిసి ల సంక్షేమానికి కృషి చేస్తానని బిసి హక్కుల పోరాట సమితి రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల విజయ్ మోహన్ పేర్కొన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు విలేఖరుల సమావేశంలో బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ చేతుల మీదుగా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు రామలింగ, రామచంద్ర, వై.వి. శేఖర్ నాయుడు, మణిశంకర, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బిసిలలో మంచి ఆదరణ, సేవ తత్వం కలిగిన మేకల విజయ్ మోహన్ బిసి హక్కుల పోరాట సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయ్ మోహన్ మాట్లాడుతూ బిసి హక్కుల పోరాట సమితి రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను నియమించిన బిసి హక్కుల పోరాట సమితి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు, బిసి హక్కుల పోరాట సమితి సభ్యులు, అభినందనలు తెలిపారు.

ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి : జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఐదు వందల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విఆర్డీఎస్ చైర్మన్ సురేంద్రరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘు రామయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్య ఉద్యమంలో పాలు పంచుకున్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియాఉద్యమం మొదలగు ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాదేవి, బీటిపి రాష్ట్ర నాయకుడు పల్లం రామ చంద్ర,విద్యార్థి నాయకుడు సుంకు రవీంద్ర,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఇందిరా గాంధీ పాత్ర అమోఘం

- ఏపీసీసీ ఉపాధ్యక్షులు షాజహాన్ బాషా కితాబు

విశాలాంధ్ర - మదనపల్లె : భారతదేశ అభివృద్ధిలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాత్ర అమోఘమని ఏపీసీసీ ఉపా ధ్యక్షులు షాజహాన్ బాషా కితాబు నిచ్చారు. సోమవారం ఇందిరాగాంధీ 38 వర్ధంతిని మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డీసాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఇందులో భాగంగా స్థానిక బెంగళూరు బస్టాండులోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా ఇందిరాగాంధీ తన కర్తవ్యాన్ని చక్కగా నిర్వర్తిం చారన్నారు. ప్రపంచ దేశాలతో సమానంగా భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి అనేక సంస్కరణలు తీసు కొచ్చా రన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా,పారిశ్రామిక రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేశారని కొనియాడారు.తన చివరి రక్తపు బొట్టు వరకు దేశ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆమె చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసి స్టేట్ జాయింట్ కో-ఆర్డినేటర్లు నాగూర్ వల్లి మరియు వేమయ్య,ఏపీసీసీ సభ్యులు షంషేర్,డిసిసి ప్రెసిడెంట్ జి.గిరీష్ కుమార్,డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్,నజీర్ బాషా, ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్ రాజేష్, యునస్ భాయ్, మదనపల్లి మహిళా అధ్యక్షురాలు రెడ్డిబూ,జబీ ఉల్లాహ్, ఖాదర్ బాషా,శంకర,సయ్యద్ బాషా, జయన్న,నూర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతావనిని ఆవిష్కరించిన మహనీయుడు పటేల్: ప్రిన్సిపల్

విశాలాంధ్ర - మదనపల్లె : విశాల భారతావనిని ఆవిష్కరిం చిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఘనంగా జరుపు కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ స్వతంత్ర భారత హోం శాఖ మంత్రిగా తన నాయకత్వ పటిమతో స్వాతంత్ర యోధుడుగానే కాక, వందలాది సంస్థానా లను తన ఉక్కు సంకల్పంతో స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసి, వ్యతిరేకించిన వారిపై సైనిక చర్యలు చేపట్టి బారతదేశంలో విలీనం చేసి విశాల భారతావనిని ఆవిష్కరించిన రాజకీయ దురంధరు డని,మన తెలుగునేలైన హైదారాబాద్, జూనాఘడ్ సంస్థానాలను దేశంలో కలిపి ఐక్యతకు మారుపేరయ్యాడన్నారు. విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగురూకతతో వ్యవహరిస్తూ దేశ సమగ్రత,సమైక్యతలను పరిరక్షణ మనం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి ప్రసంగిస్తూ పటేల్ హోం మంత్రి హోదాలో ఉండి సొంత ఇళ్లు కూడా లేని నిస్వార్థ నాయకుడని,ఆయన సేవా తత్వాన్ని విద్యార్థులు అనుసరిం చాలన్నారు. సీనియర్ అధ్యాపకురాలు శివపార్వతిదేవి విద్యార్థులచే రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఐకమత్యానికి నిదర్శనం మన దేశం: ఎస్ఐ

విశాలాంధ్ర -నిమ్మన పల్లి: ఐక్యమత్యానికి మన భారతదేశం ప్రపం చ దేశాలకు నిదర్శనంగా నిలు స్తున్నాదని స్థానిక ఎస్ఐ ఫాతిమా అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆదర్శ పాఠశాల నుండి మహిళా పోలీసులు, విద్యార్థులతో కలిసి ఎస్సై పరుగు పందెం మార్చ్ ను నిర్వహించారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కె ఎస్ ఎన్ మూర్తి తో కలిసి సమావేశం నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశంలో ఐక్యత కోసం కృషి చేశారని అన్నారు. ఆయన చూపిన కృషి ఫలితంగా నేడు మనమందరం కుల, మతాలకు, ప్రాంతాలకు, విభిన్న సాంప్రదాయాలకు అతీతంగా ఐకమత్యంగా ఉంటూ భారతదేశం ఐక్యమత్యానికి నిదర్శనమని చాటి చెబుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పటేల్ పట్టుదల యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

విశాలాంధ్ర - వాల్మీకిపురం : భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ పట్టుదల యువతకు స్ఫూర్తి దాయకం కావాలని స్థానిక జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు. వాల్మీకిపురంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశా లలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత అప్రతిహిత ధైర్య సాహసాలను ప్రదర్శించి 565 సంస్థానాలను దేశంలో భాగం చేశారని, దేశ ఐక్యతకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుణశేఖర్, ఉపాధ్యాయులు మెహరున్నిసా బీబీ, ప్రమీల, కల్పన, శిల్ప, అరుణరాణి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కెవిపల్లి: దేశ ఐక్యత-మన భద్రత", "భిన్నత్వంలో ఏకత్వం మా భారతదేశం", "భారత్ మాతాకీ జై", "భారత దేశ ఉక్కుమనిషి పటేల్" అంటూ నినాదాలు చేశారు.చేయి చేయి కలిపి మానవహారంగా ఏర్పడి రాష్ట్రీయ ఏక్తా దివస్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కే.వి పల్లి మండల విద్యాశాఖ అధికారి పి రెడ్డి భాషా ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ షేర్ భాను సి ఆర్ వి.సుమతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులంతా ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ)103వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ 103 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటీయుసి 1920 అక్టోబర్ 31న నేటి వాణిజ్య రాజధాని ముంబై నగరంలో ఆవిర్భవించిందన్నారు. ఈ దేశానికి సంపూర్ణ స్వతంత్రం ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వంతో పాటు కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ఆశయంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. విద్యుత్ సంస్థలను నరేంద్ర మోడీ ఆదాని అంబానీ లకు ఇవ్వాలని తెగ ఆరాటం పడుతున్న ఈ నేపథ్యంలో విద్యుత్ రంగంలో కార్మికులు ఏకం కావాలని కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ కావాలనే ఏకైక లక్ష్యంతో కార్మికులు ఏఐటీయూసీ స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోవాలని విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తల వెంకటరమణ, శ్రీనివాసులు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన ఏఐటీయూసీ అలుపెరగని పోరాటం

విశాలాంధ్ర- మదనపల్లె: ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం పందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సంద ర్భం గా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు మస్తాన్ సహాయ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకి ఇన్సూరె న్స్ సౌకర్యం కల్పించాలని, 103 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న నేటి వాణిజ్య రాజధాని ముంబై నగరంలో ఆవిర్భవిం చిందన్నారు. ఈ దేశానికి సంపూర్ణ స్వతంత్రం ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వంతో పాటు కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ ఆశయంగా ఏఐటీయూసీ పనిచేయడం ప్రారంభిం చిందని,ఒకవైపు నికృష్టమైన పని పరిస్థితి మధ్య అర్ధాకలి నుండి అణచి వేతల నుండి కార్మిక వర్గాన్ని విముక్తి చేస్తూ మరోవైపు దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఏఐటియుసి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎన్నో కార్మిక చట్టాల ఆవిర్భావ రూపశిల్పి అయ్యిందని, 1920 ఇండియన్ ట్రేడ్ యూనియన్ యాక్ట్ చట్టం 1936 కనీస వేతనాలు చెల్లింపు చట్టం 1948 పారిశ్రామిక ఉద్యోగస్థాయి నియామక చట్టం, 1970 కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ అండ్ అబాలిష్ చట్టం, ఈపీఎఫ్ చట్టం వంటి అనేక కార్మిక చట్టాలలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందన్నారు. విద్యుత్ సంస్థలను నరేంద్ర మోడీ ఆదాని అంబానీ లకు ఇవ్వాలని తెగ ఆరాటం పడుతున్న ఈ నేపథ్యంలో విద్యుత్ రంగంలో కార్మికులు ఏకం కావాలని కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ కావాలనే ఏకైక లక్ష్యంతో కార్మికులు ఏఐటీయూసీ స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోవాలని విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలని తెలిపారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని,భవణ నిర్మాణ కార్మికుల సంక్షేమ భోర్డును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి వరప్రసాద్. గోపాల్, నాగరాజు, సంజీవ, శ్రీనివాసులు, పోతలప్ప మధు, వాసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మదనపల్లె : కార్మికుల పక్షాన అలు పెరగని పోరాటం చేస్తున్న ఘనత ఏఐటీయూసీ దేనని అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి దేవాపేర్కొన్నారు. సోమవా రం ఏఐటీయూసీ 103వ ఆవిర్భా వ దినోత్స వాన్ని నీరుగట్టు వారి పల్లెలోనే సివిల్ సప్లయ్స్ గోడౌన్ వద్ద సివిల్ సప్లయ్స్ వర్కర్లతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఏఐటీయుసి జెండాను ఆవిష్కరించి విప్లవ నినాదాలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి హమాలీలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దేవా,పట్టణ ఉపాధ్యక్షులు తిరుమల మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాటంలో ఏఐటియుసి103 సంవత్సరాల పూర్తి చేసు కోవడం గర్వకారణమన్నారు. కార్మికులకు ఈరోజు పండుగ రోజుగా వారు అభివర్ణిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించడం మానుకోవాలని హితవు పలికారు. కార్మికుల న్యాయ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయా లన్నారు. ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం, పని గంటలు తగ్గింపు, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలనే వంటి అంశాలను పరిగణన లోకి తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఏఐటియుసి అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాల చొరవ చూపాలని, లేకుంటే కార్మికులను కలుపుకొని పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు టి.నరసింహు లు,కార్యదర్శి అయూబ్ బాషా, జాయింట్ సెక్రటరీ వీరాంజనేయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలు మండలంలో ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఏఐటీయూసీ జండా ఆవిష్కరణను సిపిఐ సీనియర్ నాయకులు మలిశెట్టి వెంకటయ్య మాదరాజు గంగాధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గురించి రైతు సంఘం నాయకులు మలిశెట్టి రాహుల్ మలిశెట్టిజతిన్ వివరించడం జరిగిందిఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాదరాజు గంగాధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనకు పోరు కలిపిన మొనగాడి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించింది ఏఐటీయూసీ అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కుల పై మునుపెన్నడూ లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 31న ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి పందుగో లమని చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య కేశవ్ ప్రసాద్ ఆటో యూనియన్ నాయకులు మనీ గిరినరసింహ లక్ష్మయ్యకృష్ణార్జున మల్లికార్జున, మధు కార్మికులు హాజరయ్యారు.

ఘనంగా సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర-చిట్వేలి : దేశ మొదటి హెూమ్ శాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్147వ జయంతి వేడుకలను మాన వత స్వచ్ఛం ధ సేవాసంస్థ ఆధ్వర్యం లో వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు ఈ సందర్భంగా స్థానిక గణేష్ హెూటల్ వారు మానవత ఆధ్వర్యంలో 22వ సోమవారం యాచకులకు పేదలు, పారిశుద్ధ్య కార్మికులకు ఆహార పొట్లాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమలో సురేంద్రరెడ్డి మునిరావు, శ్రీనువాలు జాని, మానవత సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సమైక్యతా వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉక్కు మనిషి , భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నూట నలభై ఏడవ వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల సిబ్బంది, రాయచోటి పట్టణ ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ బయా రెడ్డి, రాచవీడు స్పిరిచువల్ పిరమిడ్ సొసైటీ సెక్రటరీ జంగమయ్య ,గ్రాండ్ మాస్టర్ ఓబయ్య సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు . ఈ సందర్భంగా డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు ఐదు వందల అరవై సంస్థానాలను విలీనం చేసిన ఘనత పటేల్గారికీ దక్కుతుందని తెలియజేశారు .శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ సమగ్రత,అంతర్గత భద్రతను కాపాడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు . భారతదేశం కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు భారతీయులందరూ ఒక్కటే అనే భావన సంస్థానాల విలీనం వలన సాధ్యమైందని అభిప్రాయపడ్డారు . దేశ ఏకీకరణ స్ఫూర్తి ని కలిగించటానికి జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ ను అందరి చేత చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి . బాలాజీ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్ విజయవంతం

విశాలాంధ్ర-నందలూరు : ప్రభుత్వ వైద్యాన్ని గ్రామీణ పేదల ముంగిట్లోకి తేవడానికి ఉద్దేశించిన ప్రభుత్వ ప్రతిష్టత్మక కార్యక్రమం ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రామ్‌ని అందరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సృజన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో నెలకు రెండు సార్లు ఉచిత పరీక్షలు, మందులు మరియు ఇతర వైద్య సేవలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాటూరు రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 30 రక్త పోటు, 34 మధుమేహం, 8 రక్త హీనత, 6 గర్భిణీలు మరియు 45 ఇతర జబ్బులకు రక్త పరీక్షలు, మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయం ఏ న్ ఎం దగ్గర లేదా ఆశ కార్యకర్త దగ్గర రూట్ మ్యాప్ అందుబాటులో ఉంచామని, పౌరులు సంబంధిత తేదీలు తెలుసుకొని వారి సచివాలయం పరిధిలోనే వైద్య సేవలు నిర్ణీత తేదీలలో పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 వైద్యుడు సతీష్, ఎం ల్ హెచ్ పి షర్మిల, ఏ న్ ఎం సంపూర్ణ, లక్ష్మమయ్య, ఆశాలు పాల్గొన్నారు.

అందుబాటులోకి మొబైల్ ఆధార్ లింక్ క్యాంపు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో మొబైల్ ఆధార్ లింక్ క్యాంపు అందుబాటులోకి వచ్చింది. స్థానికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామసచివాలయ-3 పంచాయితీ సెక్రటరీ దొరబాబు తెలిపారు.సోమవారం డిఎల్ డిఓ నరసింహ మూర్తి గ్రామసచివాలయం-3 కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు మొబైల్ ఆధార్ లింక్ చేస్తూ బయోమెట్రిక్ అప్‌డేట్ చేస్తూ వచ్చామన్నారు. ప్రస్తుతం అందరికీ మొబైల్ ఆధార్ లింక్ చేస్తూ వస్తున్నామన్నారు.దశల వారీగా అన్ని గ్రామ సచివాలయాలలో క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫింగర్ ప్రింట్, అడ్రసు మార్చడం,తప్పులు ఉంటే సరిచేయడం జరుగుతుందన్నారు.నేడు నవంబర్ 1 న మంగళవారం గ్రామసచివాలయం-4 వద్ద క్యాంపు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ సెక్రటరీ దొరబాబు కోరారు.

సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న జిల్లా దేవాదాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయానికి దేవాదాయ శాఖ అధికారి విచ్చేశారు. ఈ నేపథ్యంలో ఆలయ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్ ఆయనను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పూర్తి చేసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చాట్ల విశ్వనాథ్ మాట్లా డుతూ గుండ్లూరు అగస్త్రేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు. గుండ్లూరు లోని మారెమ్మ ఆలయంలో కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) 50 లక్షల రూపాయలతో జరుగుతున్న పనులను తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, కాంట్రాక్టర్ సిద్ధారెడ్డి, రాజంపేట, నందలూరు జూనియర్ అసిస్టెంట్లు సుదీష్ రెడ్డి, శేషారెడ్డి ఆలయ అర్చకులు సునీల్, బాలస్వామి భక్తులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పోలీసుల అమర వీరుల వారో త్సవాల్లో భాగంగా పీలేరు పోలీస్ స్టేష న్ పరిధిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మా నికి ముఖ్య అతిథిగా డిఎస్పీ శ్రీధర్ పాల్గొన్నారు. పీలేరు పోలీస్ స్టేషన్ పరిదిలో పోలీసులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పట్టణ ప్రముఖులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.డిఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ.పోలీస్ సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా విధి నిర్వాహణలో, సమాజ సేవ,దేశ భద్రత కోసం,ఎంతో మంది పోలీసులు ప్రాణాలు త్యాగం చేసిన వారిజ్ఞాపకార్థం కోసం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పీలేరు: వాసవి క్లబ్ సంఘం ఆధ్వర్యం లో మేము సైతం సమాజంకోసం స్వచ్ఛంద సంస్థకు ఘన సత్కారం చేశారు. ఈ సంద ర్భంగా మేము చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి వాసవి క్లబ్ నేషనల్ అవార్డు తో సత్కరించి ఎంతగానో ప్రోత్స హించడం జరిగిందని మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు వ్యవస్థాపకులు షాహీన్ షా తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు ఇంకా ఎన్నో చెయ్యాలని వారు మనస్ఫూర్తిగా మమ్మల్ని దీవించి ఆశీర్వదించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేము సైతం సమాజం కోసం ఫౌండేషన్ లో ఉన్నటువంటి గౌరవ సలహాదారులు కరాటే మాస్టర్ దామోదర్ ఫౌండర్, అధ్యక్షులు షేక్ షాహిన్షా,ప్రధాన కార్యదర్శి షేక్ మోదీన్ భాషా (బుజ్జు),ట్రెజరర్ షేక్ షాజహాన్, జాయింట్ సెక్రటరీ కలకడ బాబు,పీలేరు టౌన్ ఇంచార్జ్ షేక్ భోదేష,స్టేట్ కన్వీనర్ అల్లా బకాష్,ఎగ్జిక్యూటివ్ నెంబర్ జావీద్,వర్కింగ్ ఇన్చార్జ్ మహమ్మద్, షార్ట్ ఫిలిం జావిద్, ఆఫీస్ ఇంచార్జ్ బావాజీ మేము సైతం సమాజం కోసం వాలంటీర్స్ సుహేల్ వారి బృందానికి వాసవిక్లబ్ సభ్యులు పామిడి జయచంద్ర, పామిడి నాగరాజు, అరవింద్, నరసింహులు సంయుక్త ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.

ఉపాధ్యాయుల స్వచ్ఛంద పదవీ విరమణ

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న జీ.వి. నారాయణ రెడ్డి సోమవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నందలూరు హైస్కూల్‌లో ఉపాద్యాయులు ఆయనకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత జీ.వి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇంకా 4 సంవత్సరాల సర్వీస్ వుండగానే పదవి విరమణ చేసి పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేయనున్నట్లు తెలిపారు. పాఠశాల బాధ్యులు శివశంకర్ రెడ్డి,రౌఫ్ బాష మాట్లాడుతూ జీ.వి నారాయణరెడ్డి ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా,రాష్ట్ర ఎఫ్ ఏ పి టి ఓ చైర్మన్ గా, ఉపాధ్యాయ జేఏసీ నాయకుడి గా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కరించారని కొనియాడారు. భవిష్యత్తు లో టీచర్ ఎమ్మెల్సీ గా గెలిచి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,కళాశాల అధ్యాపకులు షకీలా,వెంకటేశ్వర్లు,పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ఎస్ కే రెడ్డి, చక్రపాణి, వరప్రసాద్, రాజశేఖర్ రెడ్డి,కొండమూర్తి, సరోజిని, పుణ్యవతి, కృష్ణయ్య, అయేషా, రాగసుధ, లక్ష్మీ రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.